



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 29 నవంబర్ 2024 4 పేజీలు

## నిరుద్యోగ యువతకు

# స్టడీ మెటీరియల్ పంపిణీ

**- యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ బ్యూరో**

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.. రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు ప అవగాహన కల్పించారు. చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై (మిగతా 2లో)



## గ్రామీణ క్రీడాకారులలో ఉన్న

# ప్రతిభను వెలికి తీయాలి

**- క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి చేర్చాలి**

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ మరియు జిల్లా స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ -2024 నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సి.ఎం.కప్ నిర్వహణపై సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి చేర్చేం దుకు 2028 లో జరగనున్న ఒలింపిక్ క్రీడలలో మరిన్ని పతకాలు సాధించేందుకు వారిని గుర్తించి ప్రోత్సహిం చడానికి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ నేతృత్వంలో చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా ఎస్పీ, కో చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవోతో పాటు డీఈవో, డీపీవో, జీఎం పరిశ్రమలు, జిల్లా యువజన, క్రీడల సంక్షేమ అధికారి, ఒలింపిక్ సంఘం, పాఠశాల క్రీడల ఫెడరేషన్, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/ కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు. గ్రామపంచాయతీ స్థాయి డిసెంబరు 7 నుండి 8 వరకు గ్రామపంచాయతీ స్థాయి ఆటలు, డిసెంబర్ 10 నుండి 12 వరకు (మిగతా 2లో)

## సర్వే డేటా వివరాలు

# తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతంగా నిర్వహించే విధంగా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే వివరాలను ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆన్లైన్ నమోదును వేగవంతం చేసేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రోత్సహించాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ డేటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్ లను ఎక్కువగా నియమించుకోవాలని తెలిపారు. సర్వే లో సేకరించిన సమాచారం ఫారాలను భద్రపరచాలనీ తెలిపారు. మండల స్థాయిలోని డేటా ఎంట్రీ కూడా వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, కామారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సరుకుల నాణ్యత ముందుగానే పరిశీలించాలి

## జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో సరకుల నాణ్యత వంటకు ముందే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో (మిగతా 2లో)



## రాష్ట్రంలో సాగుతుంది 2లో

# ప్రజాపాలన కాదు, ఫ్రస్టేషన్ పాలన

**5వేల మందితో దీక్ష దివస్ : బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి**

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ న్నారు...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# వరి నారుపై చలి ప్రభావం

సూర్య, మోర్తాడ్

యాసంగిలో చలి ప్రభావం అధికంగా ఉండటం వల్ల వరి నారు పై ప్రభావం చూపే అవకాశాలున్నాయని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి నారు పై చలి ప్రభావం పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ రైతులకు పలు సూచనలు అందించారు. మోర్తాడ్ మండలం పరిధి పలు గ్రామాల్లో వేసిన వరి నారు మడులను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో హరీష్ మాట్లాడారు. చలి ప్రభావం వల్ల నారు మడుల్లో నారు ఎదగక పోవడం, వరి నారు ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారడం జరుగుతుందన్నారు. కొన్నిసార్లు వరి నారు ఎండిపోయే అవకాశాలున్నాయన్నారు. ఇందుకు గాను రైతులు కొన్ని పద్ధతులు పాటిస్తే వరి నారు ను



కాపాడుకోవచ్చునన్నారు. ఇందులో ముఖ్యమైన కొన్ని విషయాలను రైతుల కు సూచించారు. వరి నారు మడిలో పెట్టిన నీటిని ప్రతి రోజు సాయంత్రం వేళలో తీసివేయాలన్నారు. మరుసటి రోజు పగటి పూట వెచ్చటి నీరు పెట్టాలన్నారు. అంతేగాకుండా ఒక అడుగు ఎత్తు గల వెదురు బద్దలను తీసుకొని వరి మడి చుట్టు సన్నటి ప్లాస్టిక్ షీట్ ను అమర్చాలన్నారు. అమర్చిన ప్లాస్టిక్ షీట్ ను మరుసటి రోజు తీసివేయాల న్నారు. ఒక్కోసారి జింకు లోపం వల్ల వరి నారు ఆకుల పై తుప్పు మచ్చలు ఏర్పడినప్పుడు జింకు సల్ఫేట్ 2 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారు ఆరోగ్యంగా పెరగడానికి నారు మడిలో యూరియా మాంకోజెబ్ ను తీసుకొని మిశ్రమంగా మందును కలిపి పిచికారి చేస్తే వరి నారు ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఇదిలాఉండగా కాండం తొలుచు పురుగు భారీ నుండి కాపాడుకోవడానికి కార్బోఫ్యురాన్ 3జి గుళికలు ఒక ఎకరాకు సరిపడే నారు మడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే అగ్గి తెగులు తగలకుండా ముందుగా ట్రై సైక్లోజల్ 0.6 గ్రాములు తీసుకొని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని హరీష్ కుమార్ స్పష్టంచేశారు. ఏవైనా సందేహాలు, అనుమానాలు, సూచనలు కావాలనుకుంటే రైతులు మండల వ్యవసాయ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

## ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య, కామారెడ్డి బ్యూరో



కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీలు వెంట వెంటనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి ధాన్యం కొనుగోళ్లు, ట్యాబ్ ఎంట్రీలు, రైతులకు చెల్లింపు అంశాలపై కలెక్టర్ పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం ను పరిశీలించి కొనుగోళ్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం కాంటా చేసి సంబంధిత రైస్ మిల్లలకు తరలించాలని, అదేవిధంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల బ్యాంక్ ఖాతాలు, తదితర వివరాలను ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీల పరిశీలనకు ఆయా మండల తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి- తాసిల్దార్ దశరథ్

సూర్య, పెద్ద కొడపగల్

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని పెద్ద కోడప్ గల్ తాసిల్దార్ దశరథ్ సూచించారు. మండల కేంద్రం లోని గురుకుల బాలికల పాఠశాలలో గురువారం నాడు ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ., విద్యార్థులకు భోజనం పెట్టే విషయంలో ఎలాంటి రాజీ పడద్దని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాల అందించాలని సూచించారు. మరుగుదొడ్లు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

సూర్య- బిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బుర్రి ఆగమయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, సొసైటీ చైర్మన్ మద్ది స్వామి, మాజీ ఉప సర్పంచ్ రామగళ్ళ బిక్షపతి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలగౌడ్ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అమెజాన్ పేరిట ఫేక్ కాల్ ...

- ఉద్యోగం పేరిట 3850 మోసం..

- సైబర్ పోలీసులకు ఫిర్యాదు..

సూర్య, కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అందులో భాగంగా బుధవారం మరొక మోసం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని స్నేహపురి కాలనీకి చెందిన నాసిరోద్దీన్ కు అమెజాన్ పేరిట ఉద్యోగం ఇస్తామని ఫేక్ కాల్ వచ్చింది. మొదటగా 650 రూపాయలు చెల్లించి ఐడి తీసుకోవాలని కోరగా అతను ఐడిని తీసుకున్నాడు. తర్వాత 1650 1650 చొప్పున మళ్లీ డబ్బులు ఫోన్ పే ద్వారా అమెజాన్ కంపెనీకి చెందిన రాకేష్ కుమార్ కమలేష్ ఇద్దరూ మాయ మాటలు చెప్పి మోసం చేశారు. అసలు విషయం ఏంటంటే ఐడి తీసుకుంటే 30,000, 15,000 జీతం నెలవారిగా జీతం ఉంటుందని అదేవిధంగా ప్రొడక్ట్స్ ప్యాకింగ్ చేయాలని వారు చెప్పినట్లు బాధితులు వాపోయాడు. బుధవారం మేము వస్తున్నాం మళ్లీ తిరిగి 2750 రూపాయలు పంపియాలని 15 కిలోమీటర్ల దూరంలో కామారెడ్డి లో ఉన్నామని చెప్పగా నాసిరుద్దిన్ ఒక్కసారి జాగ్రత్త పడి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 7228063280, 987021 7408 ఈ రెండు నంబర్ల నుంచి కాల్స్ వచ్చాయని బాధితుడు తెలి పాడు. ఈ విషయమై సైబర్ పోలీసులు కామారెడ్డి పట్టణ పోలీసులకు ఫిర్యాదును ఫార్వర్డ్ చేశారు.

## గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

(మొదటి పేజీ తరువాయి)

మండల, మునిసిపల్ స్థాయి, 2024 డిసెంబర్ 16 నుండి 21 వరకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయికి కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ఉత్తమ జట్టును ఎంపిక చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 27 డిసెంబర్ 2024 నుండి 2 జనవరి 2025 వరకు జరుగుతాయనీ తెలిపారు. జిల్లాలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగాలలో బాలురు, బాలికలకు క్రీడలు నిర్వహించుటకు సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, వివిధ శాఖల అధికారులు, వివిధ ఫెడరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సరుకుల నాణ్యత ముందుగానే పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, వాటిపై తప్పనిసరిగా మూతలు బిగించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. భోజనం వండిన తరువాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే తహశీల్దార్ దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## రాష్ట్రంలో సాగుతుంది ప్రజాపాలన కాదు, ఫ్రస్టేషన్ పాలన

సూర్య, నిజామాబాద్ బ్యూరో

రాష్ట్రంలో సాగుతున్నది ప్రజా పాలన కాదని, ఫ్రస్టేషన్ పాలనని, సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఏడాదైనా రైతు బరోసా ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు బోనస్ అనేది ఒక బోగస్ పథకమని వ్యాఖ్యానించారు. ఐదువేల మందితో దీక్షా దివస్ జిల్లాలో ఐదువేల మందితో దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు జీవన్‌రెడ్డి తెలిపారు. దీక్షా దివస్‌కు నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ వాదులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు రాంకిషన్ రావు, సుజీసింగ్ ఠాగూర్, అయేషా తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి 11

జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్, పరిశుభ్రమైన మరుగుదొడ్ల వివరాలు డిసెంబర్ 5 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్, పంచాయితీ, రైల్వే తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., మాన్యువల్ స్కావెంజర్, ఇన్సానిటరీ టాయిలెట్స్ వివరాలు ప్రభుత్వానికి సమర్పించవ లసిన ఉందని, జిల్లాలోని పంచాయితీ, మున్సిపల్, రైల్వే పరిధిలో ఉన్నట్లయితే అట్టి వివరములు జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి కార్యాలయమునకు డిసెంబర్ 5 లోగా సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, సి.పి.ఒ. రాజారాం, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణు గోపాల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత లేనిది ప్రభుత్వానికా? పట్టించుకోని అధికారులకా?

## - శైలజ బాధిత కుటుంబానికి సీఎం బాధ్యత వహించాలి
## - విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ డిమాండ్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ హాస్టళ్లలో నాసిరకమైన భోజనం పెడ్తూ విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుతుందని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మండిపడ్డారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ., కేజీబీవీని మొదలుకొని వర్సిటీల వరకు ఉడికి ఉడకని భోజనం అందిస్తూ, మెనూ తుంగలో తొక్కి విద్యార్థుల కడుపు మాడ్చుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పే మాటలకు గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితులకు పొంతన లేకుండా పోతుందని అన్నారు. కొన్నిచోట్ల చాలా మెత్తగా, కొన్ని చోట్ల ఉడకని మధ్యాహ్న భోజనం పెడ్తూ, కనీసం తినేందుకు వీలుగా లేకుండా పెడ్తూ విద్యార్థులకు ఇబ్బందులు గురి చేస్తూ, తింటే అస్వస్థతకి లోనై ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి నెలకొంటుందని మండిపడ్డారు. ఒక వైపు నాసిరకం భోజనం వడ్డిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవంటూ ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాలలో నాసిరకం భోజనంతోని విద్యార్థుల కడుపు మాడుస్తున్నారని అన్నారు. కొమరం భీం జిల్లా వాకండి ఆశ్రమ పాఠశాలలో సెప్టెంబర్ 30న మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన విషయం తెలిసిందే అని వీరిలో శైలజ అనే గిరిజన విద్యార్థిని మృతి చెందింది. ఈ విషాద ఘటన మరువక ముందే మాగనూరు జడ్పీ పాఠశాలలో మళ్లీ అదే తీరుగా ఫుడ్ పాయిజన్ కావడం, విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు నామమాత్రపు తనిఖీలు కాకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని, బాధిత కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని లేనియెడల తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**సూర్య కామారెడ్డి**



గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని కామారెడ్డి మున్సిపల్ దగ్గర్లో ఉన్న విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత ముఖ్య అతిథిగా వచ్చి మాటాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానీయుడు సామాజిక బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మన జ్యోతిరావు పూలే గారు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా నివాళులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంఘసంస్కర్త మహిళ విద్యాభివృద్ధికి అనేక మార్గదర్శి నిత్యస్ఫూర్తిదాత సమాజంలోని కుల పరమైన పరమైన విపక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయులు మన ప్రపంచానికి విద్య ధార పోషణ దాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాజయ్య. హాజీ అబ్దుల్ అజీజ్. జిల్లా యూత్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్. జీవీఎం విటల్. మ్యాదరి సంఘం జిల్లా అధ్యక్షులు .ఏ కిషన్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎం రవి కుమార్. పి ప్రవీణ్ కుమార్. బహుజన సంఘాల జిల్లా కార్యదర్శి ఖ్యాతం సిద్ధ రాములు .అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు.కొత్తపల్లి మల్లయ్య .అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు. కే గంగారం .ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరవింద్ కుమార్. భూమయ్య. బహుజన కుల సంఘాల వారు తదితరులుపాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణపై ఆరోగ్య సిబ్బంది అవగాహన

**సూర్య- బిక్కనూర్**

బాల్య వివాహాల నివారణపై గురువారం మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది, ఆరోగ్య ఆశ కార్యకర్తలు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే ఆడపిల్లకు వివాహం జరిపించాలని, 18 సంవత్సరాల లోపు వివాహం జరిపిస్తే చట్ట విరుద్ధమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దివ్య, పూజ, అమిత, ప్రశాంత్, సూపర్వైజర్ రాజమణి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, స్టాఫ్ నర్స్ హరిత, ఫార్మసిస్ట్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## భీమ్‌గల్‌లో పూలె వర్ధంతి

**సూర్య, భీమ్‌గల్**



వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, సామాజిక ఉద్యమకారులు, మార్గదర్శి శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ మండల కేంద్రంలో పూలే విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన తొలి సామజిక ఉద్యమకారుడు, అసమానతలు రూపు మాపడానికి సమానత్వమే ద్యేయంగా మహిళలకు కూడా విద్య అవసరమే అని చెప్పి దేశంలోనే మొట్ట మొదటి సారిగ బాలికలకు పాఠశాలలు ఏర్పాటుచేసిన గొప్ప సంఘ సంస్కర్త, స్వేచ్ఛ, సమానత్వం అనే నినాదంతో ఆనాడు నిమ్న జాతి ప్రజలపై జరిగిన కుల కుట్రలను చేదించి అట్టడుగు వర్గాల మానసిక బానిసత్వపు సంకెళ్ళ నుండి విముక్తి పొందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పర్శ అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్ది అవినాష్, కుప్కల్ మాజీ సర్పంచ్ బొర్రన్న, రాంరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్య మోర్తాడ్**



ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీలకు జీవనభృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాలెం రోడ్డు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం కార్యాలయంలో అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు 12 వేల జీవనభృతి అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు. కూలీలకు పనులు దొరకక కుటుంబపోషణ భారమై దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఒకవైపు విద్యా, వైద్యం, మరోవైపు ఉండటానికి ఇళ్ళు లేక మానసికమైన వేదనాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కూలీలను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకుంటే వారి జీవన విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉందన్నారు. బి జె పి సైతం కూలీలను ఆదుకోవడంలో విఫలం చెందిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కిషన్, సురేష్, సత్తేక్క, అశోక్, దామోదర్, దయాల్ సింగ్, పోశెట్టి, నాని, అంజలి, శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో పాఠశాలలోభారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ సామాజిక తత్వవేత్త, జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి జ్యోతిరావు పూలే. 134వ వర్ధంతి నీ గురువారం నిర్వహించారు అనంతరం భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి కుసుల కంటి సాయిలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే జీవితంలో చేసిన ఉద్యమాలు పోరాటాల గురించి వివరిస్తూ సమాజంలోని కుల వివక్షపై తనదైన అభిప్రాయాలు ఏర్పరచుకొన్నారు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని జ్యోతిరావు పూలే కోరారు. కుల వ్యవస్థను బానిసత్వం గా పరిగణిస్తూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరి వంటి ఎన్నో పుస్తకాలు రాశాడు. నిమ్న కులాల వాళ్లలో ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం పెంపొందించే విధంగా జ్యోతిబా పూలే కృషి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బేల , భవన నిర్మాణ కార్మిక సంఘం విలేజ్ ప్రచార కార్యదర్శి పిట్ల హనుమంతు, పుట్ల చంద్రశేఖర్, పల్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పీటిసి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ కుటుంబ సభ్యులను గురువారం లింగంపేట్ మాజీ జెడ్పీటిసి శ్రీలత సంతోష్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని బాణాపూర్ తాండ కాంగ్రెస్ నాయకుడు పీర్ సింగ్ తల్లి,ఎక్కపల్లి మాజీ సర్పంచ్ సతీష్ గౌడ్ తాత,సజ్జంపల్లి మాజీ సర్పంచ్ పుట్టి పోచయ్య తల్లి చనిపోయిన విషయం తెలుసుకున్న జెడ్పీటిసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.వీరి వెంట ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,లింగంపేట్ మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు పూల్ సింగ్,లక్ష్మీనారాయణ, హరి సత్యం,ఏదుల్,దత్త్రాద్రి,మీరజ్,సిద్దు,శివ లాల్, పరువయ్య,లచ్చిరెడ్డి,సిద్ధి రాములు,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## బాల్యవిహాలు నిర్వహించి
## పిల్లల జీవితాలు నాశనం చెయ్యొద్దు

### - ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు

**సూర్య, లింగంపేట్**



బాల్య వివాహాలు నిర్వహించి పిల్లల జీవితాలను నాశనం చేయొద్దని లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు.ఆమె గురువారం లింగంపేట్ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలో తల్లి దండ్రులు పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడంతోశారీరకంగా ఎదగకుండా గర్భం దాల్చడం వలన రక్తహీనత ప్రసవశంలో సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువ ఉందని పేర్కొన్నారు.వివాహం వల్ల చదువు మధ్యలో ఆగిపోవడం భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం జరుగుతుందన్నారు.చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు మానసిక సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి అంతరాయం విద్యావంతులుగా ఎదుగక పోవడం, కుటుంబ కలహాలు జరుగుతాయని అన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి వారికి అవగాహన కల్పించారు.బాల్య వివాహం అనేది అమ్మాయిల జీవితం నాశనం ఒక సమస్యని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇతరులతో బాల్యవివాహాలు చేయకుండా నివారిస్తూ అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి భా పూలె వర్ధంతి

**సూర్య మోర్తాడ్**




మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి భా పూలె 134 వర్ధంతి సందర్భంగా దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ బాల్య వివాహల పై ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహానుభావుడని అన్నారు. 1864 లో ' బాల హత్య ప్రతి బంధన్ గృహ ' స్థాపించి వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారన్నారు. కుల, మత, వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించారన్నారు. దళితుల బతుకులు మారాలంటే విద్య ముఖ్యమని నేర్చుకోడానికి పాఠశాలలు నిర్మించారన్నారు. విద్యను అందించిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. పూలె త్యాగాలను ముందుకు తీసుకెళ్లాలని రాజారాం కోరారు. ఈ కార్యక్రమం లో పులి రాజశేఖర్, శ్రీనివాస్, గుంట భావన్న తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

## - నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయం నందు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ద రాములు, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ., సామాజిక తత్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు అందరికి ఉచిత విద్యాను అందించడానికి పోరాటం చేశారు. కుల నిర్మూలన కావాలని ఆనాడే సత్యశోధకు శోదక్ సమాజాన్ని నిర్మించి వివాహాలను జరిపించడం జరిగిందన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు నిలిచారు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి సామాజిక ఉద్యమ కారులుగా నిలిచారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు బానిసలుగా ఉండడానికి బ్రాహ్మణీయ దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడం, అందుకు చదువు లేకపోవడమే మూలమని పూలే గ్రహించాడు. 1834-38 కాలంలో పూలే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం ప్రారంభించారు అని తెలిపారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను తెలుసుకొని అతని అడుగు జడలో నడుస్తూ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని కొనసాగించే దిశగా ఉద్యమాలు చేయాలన్నారూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా చరిత్రను పాఠ్య పుస్తకాలలో తొలగించే కుట్ర జరుగుతుందని అన్నారు. బహుజనులు అందరూ మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మలన్న, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, బీసీ సంగం జిల్లా అధ్యక్షులు శివరములు,అంబెడ్కర్ సంగం జిల్లా అధ్యక్షులు కోత్తల గంగారాం, డీఎస్పీ జిల్లా బాద్యులు అరవింద్,చాకలి సాధన సమితి జిల్లా అధ్యక్షులు రాజయ్య, ప్రముఖ న్యాయవాది నాగభూషణం, భూమయ్య,మనోజ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## చొక్కయ్య ఉత్సవాలకు ఆహ్వానం

సూర్య, భీమ్‌గల్



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని చొక్కయ్య గుట్ట వద్ద ప్రతి యేటా నిర్వహించే ఉత్సవాలకు రావాలని ఉత్సవ కమిటీ సభ్యులు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. గురువారం హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షుడిని కలిసి ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే అత్యంత వైభవోపేతం అయిన స్వామి కల్యాణ వేడుకల్లో స్వయంగా పాల్గొనాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వచ్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. పీసీసీ ని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, సభ్యులు బొదిరే విశాల్, శ్రీనివాస్, గంగాధర్, గంగారాం, తిరుపతి, లింబాద్రి, శంకర్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన చైతన్య విద్యార్థులు

సూర్య- బిక్కనూర్



రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులు కౌశిక్ యాదవ్,ప్రీతి, కృషిత్ లు డిసెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ సంబరాలలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ ఉపాధ్యాయులున్నారు

## బాల్యవివాహాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతిజ్ఞ

సూర్య రాజంపేట



రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్య వివాహాలను అరికట్టాలని వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. బాల్య వివాహాల పట్ల ప్రజల్లో అవగాహనలు కల్పించాలని సిబ్బందికి తెలియజేయడం జరిగిందనిఅన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గమనిస్తే తెలిస్తే చైల్డ్ లైన్ ఉచిత టోల్ ఫ్రీ 1098కి సమాచారం అందించాలని తెలిపారు.

## గుండె పోటుతో మృతి చెందిన బాధిత కుటుంబానికి 5,000 ఆర్థిక సాయం

### - మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలం లోని మచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నార గౌడ్ వదిన విజయమ్మతో పాటు లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ప్రిన్సీ స్టడీ సెంటర్ నిర్వాహకులు మొగులయ్య, వదిన కర్రోళ్ల రుక్మిణి (40) లక్మపూర్ గ్రామంలో గురువారం తెల్లవారు జామున ఇరువురు గుండె పోటుతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురు వారం ఉదయం అనుచరులతో



పార్థివ దేహానికి పూలమాల వేసి మొగులయ్య కుటుంబానికి అధర్య పడవద్దని మనోధైర్యం కల్పించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతో పాటు అడవి లింగాల యూత్ అధ్యక్షులు కొరంపల్లి శ్రీనివాస్, లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షులు సాయిలు, సిద్దయ్య, పెద్ద రెడ్డి గ్రామ అధ్యక్షులు యాసిన్, లక్ష్మీకాంత్, పాండు, వడ్ల శ్రీను, రియాజ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వసతి గృహం పరిశీలించిన ఎంపీడీఓ

సూర్య, భీమ్‌గల్



భీమ్‌గల్ పట్టణంలోని ఎస్సీ బాలుర ప్రభుత్వ హాస్టల్‌ను గురువారం ఎంపీడీఓ సంతోష్ కుమార్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ వసతి గృహం తనిఖీ చేయడం జరిగిందన్నారు. హాస్టల్ లోని సరుకులు భద్రపరిచే గది, వంటరూమ్, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. స్టూడెంట్స్ కొరకు వంట చేసేందుకు తెచ్చి నిలువ చేసిన సరుకులు పరిశీలించారు. వండిన ఆహారం నాణ్యత చూశారు. స్టూడెంట్స్ కొరకు వంట చేసేటప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. వంట వండిన తదుపరి పాత్రలపై మూతలు ఉంచాలని సూచించారు. వంట సరుకులు మూత లు ఉన్న వాటిలోనే భద్రంగా ఉంచాలన్నారు. భోజనాలు రెడీ చేశాక వాటిని ఒకసారి తిని చూడాలని తెలిపారు. సరుకులు, కూరగాయలు నాణ్యమైన వాటిని మాత్రమే వంటకు ఉపయోగించాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచాలన్నారు. అనంతరం హాస్టల్ గదులు, ఫ్యాన్స్, విద్యుత్ సౌకర్యం, త్రాగు నీరు, టాయిలెట్స్ తదితర పరిశీలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సూర్య- బిక్కనూర్



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శమర్తి బలరాం రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గురువారం తక్షణ సహాయం కింద ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేసిన బలరాం కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు వినోద్ గౌడ్, వీడీసీ ఉపాధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, పార్టీ నాయకులు తుమ్మ లక్ష్మణ్, చేపూరి బుదయ్య, రామస్వామి, మాణిక్యం, బిక్షపతి తదితరులు ఉన్నారు

## డెంగీతో బాధపడుతున్న సోమరం గ్రామం

సూర్య కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం సోమ రం గ్రామంలో సుమారు ఒక నెల రోజుల నుండి డెంగ్యూ మరియు చికెన్ గున్యా జ్వరము ఇతరత్రా వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఆ గ్రామంలో 3 వందల ఇండ్లు ఉన్నాయి ఇప్పటివరకు సుమారు 250 ఇండ్లలో జ్వరాల బారిన పాడిన వారు ఉన్నారు ఈ గ్రామంలో ఈ విష జ్వరాల ద్వారా ఎంతో మంది ఇంకా ఇబ్బంది పడుతున్నారు కానీ ఆరోగ్యశాఖ వారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు దీనిపై వెంటనే జిల్లా వైద్యశాఖ అధికారి స్పందించి ఆ గ్రామంలో క్యాంప్ ఏర్పాటు చేసి చికిత్స చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సూర్య, భీమ్‌గల్



భీమ్‌గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు కు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ మెండోరా పాఠశాల కు చెందిన ఏ. ఆర్తి, నివేదిత సయ్యద్ ఇహద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి డీ. స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఆర్తి ని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్, సాగర్, ఇమాన్యుయల్, వినోద్, గంగామోహన్, ఆజీమ్, రఘువాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయం వద్ద బోరు బావి తవ్వకం

సూర్య, భీమ్‌గల్



భీమ్‌గల్ పట్టణం చొక్కయ్య గుట్ట అయ్యప్ప ఆలయం వద్ద నీటి సౌకర్యార్థం బోరు బావి పనులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం బోరు బావి నిర్మాణానికి భూమి పూజా జరిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమి టీ అధ్యక్షులు కన్నె సురేందర్ ఉపాధ్యక్షులు రాంగిరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ శ్రీనివాస్, కేటీ శ్రీనివాస్, సదాశివ్, శోభన్ రెడ్డి, రాజునాయక్, ఈశ్వర్ ,కౌన్సిలర్ లు సతీష్ గౌడ్, బొదిరే నర్సయ్య , అయ్య ప్ప స్వాములు , విగ్నేష్, శ్రీనివాస్, పర్సరత్నం, పోల్కం సుదర్శన్, జలంధర్ ,వ్యాపారస్తులు పలువురు నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ పనులు కొన్ని నెలలుగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఎల్లారెడ్డి మండల ప్రజలు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు మొర పెట్టుకోగా ప్రజల మొర ఆలకించిన ఎమ్మెల్యే మదన్మోహన్ స్పందించి నిధులను మంజూరు చేయ్యడం తో పనులు మొదలయ్యాయి దాంతో గురు వారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ పనులను పరిశీలించారు సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తొందరగా పూర్తి చేయాలని కోరారు, పనులు నాణ్యతగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కాంట్రాక్టర్కు సూచించారు మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు కార్యక్రమంలో కౌన్సిలర్లు జంగం నీలకంఠం ,అల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, నునుగొండ శ్రీనివాస్ , నో మంచిర్యాలవిద్యాసాగర్ , గాదె తిరుపతి తదితరులు ఉన్నారు